# ★ నోరు జారితే?... ★

రచన: శ్రీ వెంపలి వెంకటశివప్రసాద్.

★

కలక్టరాఫీసులో టైపిస్టు ఉద్యోగం కోసం అప్లయి చేసిన సర్వేశ్వరరావుకు అదృష్టం కలసి వచ్చి ఇంటర్వ్యూ కాల్ వచ్చింది. ఆరోజు ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకల్లా కలక్టరాఫీసులో హాజరవాలి సర్వేశ్వరరావు. ఉదయం ఏడుగంటల కల్లా ఆదుర్దాగా బస్ స్టాప్‌కు చేరుకున్నాడు సిటీ బస్సుకోసం.

కలక్టరాఫీసుకు పోయే సిటీబస్సురావడానికి ఇంకా టైం ఉండడంవల్ల బస్ స్టాప్‌లో ప్రక్కన ఉన్న వ్యక్తితో లోకాభి రామాయణానికి ఉపక్రమించాడు. తనే కల్పించుకుని అడిగాడు ప్రక్కన ఉన్నవ్యక్తిని "ఏవండీ ఎక్కడిదాకా వెళ్తారు?" అని.

"కలక్టరాఫీసుకు" జవాబిచ్చాడవతలి వ్యక్తి.

"కలక్టరాపీసుకు దేనికి? ఇంటర్వ్యూకా?" సర్వేశ్వరరావు మళ్ళీ అడిగాడు.

"కాదు" విసుగ్గ జవాబిచ్చాడవతలి వ్యక్తి. బహుశా సర్వేశ్వరరావు తానుమాట్లాడ్డం ఆయనకు ఇష్టంలేనట్లుగా ఉంది. కాని సర్వేశ్వరరావు మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలాగా మళ్ళా మాట్లాడడం మొదలెట్టాడు అతనితో.

"నేను కలక్టరాపీసులో ఇంటర్వ్యూ వెళుతున్నాను లెండి. అయినా సెలక్ట్ అవుతానన్న నమ్మకం మాత్రం లేదు. ఎందుకంటే వాళ్ళు సెలక్ట్ చేసేది నాలాంటి ఎక్స్‌పీరియన్స్ ఉన్న వ్యక్తుల్ని కాదట, డబ్బు ఇచ్చేవాళ్ళను ఎన్నిక చేస్తుంటారట. ఇంటర్వ్యూలకు వచ్చే ఆపీసర్లంతా డబ్బు మింగేవాళ్ళేనట. అందులోనూ ఈ రోజు ఇంటర్వ్యూకు వచ్చే ఆపీసరు మరీ లంచగొండువాడట దయా దాక్షిణ్యం రవంతైనా లేదట." సర్వేస్వరరావు ఏకరువు పెడుతున్నాడు. ఇంటర్వ్యూలకి వచ్చే ఆపీసర్లంతా డబ్బుకు కక్కుర్తిపడే మనుషులేనని సర్వేశ్వర అభిప్రాయం.

బిర్రున శబ్దం చేసుకుంటూ అవతలివ్యక్తి సమాధానం వినకుండానే ఆదుర్దాగా సిటీబస్సు ఎక్కేసాడు సర్వేశ్వరరావు. ఎలా అయితేనేం అనుకున్న టైంకు కలక్టరాపీసుకు చేరుకున్నాడు. చాలాసేపు ఆపీసు బయట పడిగాపులుపడి, తన వంతురాగా కాలర్ సవరించుకొని ఆపీసరున్న గదిలోకి వెళ్ళాడు. అలా లోపలకు వెళ్ళిన సర్వేశ్వరరావుకు నిలుచున్న పళంగా ముచ్చెమటలు పోసేస్తున్నాయ్, కాళ్ళు గజగజ వణుకుతున్నాయి, నోటమాట రావడం లేదు.

సర్వేస్వరరావు అంతగా కంపించి పోడవడానికి కారణం ఏమిటంటే – కొద్ది క్షణాల క్రితం బస్ స్టాప్‌లో తనతో మాట్లాడిన వ్యక్తే ఈ ఆపీసరు.

ప్రతి పేనాలకు సరిపోవు...

సర్జన్ ఇంక్




**Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Street, Madras-600001.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 17 & 19, Badrian Street, Madras-600001.**